శ్రీ వేపచేదు విద్యా పీఠము

Vepachedu Educational Foundation, Inc.

మన సంస్కృతి
Mana Sanskriti

౫౧౦౬ కలియుగము, ౧౯౨౬ శాలివాహనశకము, ౨౦౬౨ విక్రమార్కశకము , తారణ సంవత్సరము, ఫాల్గుణ మాసము
౨౦౦౫ క్రీస్తుశకము, ఏప్రిల్

కూచి నరసింహము (౧౮౬౬–౧౯౪౦)

వేపచేదు శ్రీనివాసరావు

కూచి నరసింహముగారు ౧౮౬౬ లో జన్మించారు. ఆయన సంస్కృతాంధ్ర భాషలలో గొప్ప పండితుడు. నరసింహముగారు బియ్యేలో పట్టభద్రులయిన తరువాత ఆంగ్ల పాఠశాలల్లో ఉపాధ్యయుడుగా యెలమంచిలి, నరసాపురము, నూజివీడు, పిఠాపురము మొదలయిన నగరాలలో పనిచేసారు. తరువాత ఉపాధ్యాయ వృత్తిని వదిలి, వారు పిఠాపురము మహరాజావారి ఆంధ్ర నిఘంటు కార్యాలయములో కొంతకాలము పనిచేసారు.

నరసింహముగారు శ్రీ రామ భక్తుడు. వారి రచనలలో భక్తిరసము కనపడుతుంది. రామకృష్ణపరమహంస, గౌరాంగ చరిత్రలు వారి భక్తిరస ప్రధాన రచనలు. నరసింహముగారు తెలుగు ప్రజలకు వివెకానందస్వామిగారిని తమ 'ప్రాక్పశ్చిమసారము' ద్వారా పరిచయము చెసారు. వారు ఎన్నెన్నో నవలలు, నాటకాలను కూడ రాసారు. చిన్నపిల్లలకోసము వారు బాలవిజ్నాన తరంగిణి అనే గ్రంధమాలను ప్రచురించారు.

మూలము: నా వాఙ్మయ మిత్రులు, టేకుమళ్ళ కామెశ్వరరావు

Copyright © 1998-2005 Vepachedu Educational Foundation, Inc. USA. All rights reserved.
http://www.vepachedu.org